

వెల్దండ మండలం చౌదర్‌పల్లిలో ఇంటింటి ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు



కడ్తాల్ : బీఆర్ఎస్‌లో చేరిన వారికి గులాబీ కండువాలు కప్పుతున్న జెడ్పీటీసీ దశరథ్‌నాయక్

# మూడోసారి అధికారం బీఆర్ఎస్‌దే

- మున్సిపాలిటీలో జోరుగా బీఆర్ఎస్ శ్రేణుల ప్రచారం
- జైపాల్‌యాదవ్‌కు ఓటేద్దాం.. బీఆర్ఎస్‌ను గెలిపిద్దాం
- సీఎం కేసీఆర్‌తోనే మరింత అభివృద్ధి అంటూ పిలుపు



కల్వకుర్తి మున్సిపాలిటీలో ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

కల్వకుర్తి, నవంబర్ 23: ముచ్చటగా మూడోసారి అధికారం బీఆర్ఎస్ పార్టీదే నని కల్వకుర్తి పీఏసీసీఎస్ చైర్మన్ జనార్దన్ రెడ్డి అన్నారు. గురువారం కల్వకుర్తి మున్సిపాలిటీలోని 13వ వార్డులో పీఏసీసీఎస్ చైర్మన్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్‌కు మద్దతుగా ఇంటింటి ప్రచారం నిర్వహించారు. బీఆర్ఎస్ ప్రభుత్వం ఇచ్చిన సంక్షేమ పథకాలను వివరించడమే కాకుండా, మరోసారి బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఇచ్చే సంక్షేమ పథకాల మానిఫెస్టో వివరిస్తూ బీఆర్ఎస్ అభ్యర్థి జైపాల్‌యాదవ్ ఓటు వేయాలని అభ్యర్థించారు. కాంగ్రెస్, బీజేపీ నాయకులు చెప్పే గారడీ మాటలు నమ్మి మోసపోవద్దని సూచించారు. కల్వకుర్తి మున్సిపాలిటీకి బీఆర్ఎస్ ప్రభుత్వం పెద్దమొత్తంలో నిధులు ఇవ్వడం వల్ల కల్వకుర్తి పట్టణం గణనీయంగా అభివృద్ధి సాధించిన విషయాలను గుర్తు చేశారు. మున్సిపాలిటీలోని హరిజనవాడలో బీఆర్ఎస్ నాయకులు సత్యనారాయణ ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ప్రభుత్వం ఇస్తున్న సంక్షేమ పథకాలను వివరించారు. బీఆర్ఎస్ అభ్యర్థి జైపాల్‌యాదవ్‌కు ఓటు వేయాలని అభ్యర్థించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

### వెల్దండ మండలంలో...

బీఆర్ఎస్ అభ్యర్థిని భారీ మెజార్టీతో గెలిపిద్దామని చౌదర్‌పల్లి బీఆర్ఎస్ అధ్యక్షుడు లోడిగే తిర్పతయ్యయాదవ్ అన్నారు. వెల్దండ మండల కేంద్రంతో పాటు మండల పరిధిలోని చౌదర్‌పల్లి, నారాయణపూర్ తదితర గ్రామాల్లో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే జైపాల్ యాదవ్‌కు మద్దతుగా గురువారం నాయకులు, కార్యకర్తలు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. గ్రామాల్లో ఇంటింటికీ తిరుగుతూ బీఆర్ఎస్ పార్టీ ప్రచార కరపత్రాలు పంచి పెట్టారు. కారు గుర్తుకు ఓటేయాలని కోరారు. ఎంజీ కాలనీతండాలో బీఆర్ఎస్ నాయకుడు తానేశ్ యాదవ్‌తో కలిసి గ్రామ సర్పంచ్ శంకర్‌నాయక్, వ్యవసాయ పొలాల వద్ద రైతులను కూలీలను కలిసి కారు గుర్తుకు ఓటేయాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు బాలు, చొక్కన్నపల్లి శ్రీనివాస్‌రెడ్డి, వెల్దండ ఎంపీటీసీ నిరంజన్, ఆనంద్, శంకర్, ప్రభాకర్, కృపానందం, రాము, అర్జున్, శేఖర్, రవి, బాలరాజు, చంద్రశేఖర్, వెంకటయ్య, ప్రసాద్, ఈదులపల్లి శ్రీనివాసులు, శ్రీకాంత్, రాజు, శివ, వెంకటయ్య, వెంకట్‌ముదిరాజ్, ఎంఎస్‌గౌడ్, నిరంజన్‌గౌడ్, మల్లయ్య, బాలకృష్ణ, సాయిలు, మట్టపర్వతాలు గౌడ్ పాల్గొన్నారు.



బీఆర్ఎస్ పార్టీలో చేరిన వారికి గులాబీ కండువాలు కప్పుతున్న ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్

## కాంగ్రెస్, బీజేపీ డిపాజిట్లు గల్లంతు

**బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి, ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్**

ఆమనగల్లు (మాడ్గుల), నవంబర్ 23: నవంబర్ 30న జరగనున్న ఎన్నికల్లో కాంగ్రెస్, బీజేపీ పార్టీలకు డిపాజిట్ గల్లంతవడం ఖాయమని బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్ అన్నారు. సీఎం కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణలో బీఆర్ఎస్ పార్టీ మూడోసారి అధికారంలోకి వస్తుందన్నారు. మాడ్గుల మండలం సుద్దపల్లి, అసిరెడ్డి పల్లి నుంచి దాదాపు 100 మంది కాంగ్రెస్, బీజేపీ నాయకులు, కార్యకర్తలు మండల బీఆర్ఎస్ మండల అధ్యక్షురాలు చలికంటి ఆదిలక్ష్మి ఆధ్వర్యంలో ఆమనగల్లు మున్సిపాలిటీకి చెందిన బీజేపీ , కాంగ్రెస్ నాయకులు దాదాపు 30 మంది గురువారం ఆమనగల్లు ఏఎంసీ వైస్ చైర్మన్ తోట గిరి యాదవ్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్ సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. వారికి రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్, ఎన్నికల ఇన్‌చార్జి గోళి శ్రీనివాస్ రెడ్డితో కలిసి ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్ గులాబీ కండువాలు బీఆర్ఎస్ పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్ మాట్లాడుతూ కాంగ్రెస్, బీజేపీలకు శంకరగిరి మాన్యాలే దిక్కన్నారు. బీఆర్ఎస్ పార్టీ మ్యానిఫెస్టోని చూసి ప్రతిపక్ష పార్టీల నాయకులకు నిద్ర కూడా పట్టడం లేదన్నారు. కార్యక్రమంలో ఏఎంసీ వైస్ చైర్మన్ తోట గిరియాదవ్, వైస్ ఎంపీపీ జక్కు అనంతరెడ్డి, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు అర్జున్‌రావు, ఏమిరెడ్డి జైపాల్ రెడ్డి, మున్సిపల్ అధ్యక్షుడు నేనావత్ పత్యానాయక్, రైతుబంధు సమితి అధ్యక్షుడు నిట్ట నారాయణ, సర్పంచులు లక్ష్మణ్, సోన, ఎంపీటీసీలు దోనాదుల కుమార్, సరిత, మాడ్గుల మహిళా విభాగం అధ్యక్షురాలు చలికంటి అదిలక్ష్మి, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు సయ్యద్ ఖలీల్, కోట శ్రీనివాస్, గుత్తి బాలస్వామి, రవి, నాయకులు కొమ్ము ప్రసాద్, తోట కృష్ణ, డేరంగుల వెంకటేశ్, చలీచీమల సతీశ్, సైదులు, వరికుప్పల గణేశ్, హైమద్, రేపని శివ, రేపని విజయ్, గణేశ్, రమేష్‌నాయక్, రైసల్‌నాయక్, వినోద్‌నాయక్ ఉన్నారు.

## అభివృద్ధికి పట్టం కట్టండి.

ఆమనగల్లు : బీఆర్ఎస్ సర్కార్‌తోనే గ్రామాలు, తండాలు అభివృద్ధి చెందాయని, మరింత ప్రగతి సాధించాలంటే కేసీఆర్‌ను మళ్లీ సీఎం చేయాలని బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి, ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్ కోరారు. ఆమనగల్లు మండలంలోని పులిగోనిపల్లి తండా, సీతారాంనగర్‌తండా, కోనాపూర్, గేట్ తండా, రాముసుంతల, పెద్దతండా, చిన్న తండా, ఆకుతోటపల్లి, గౌరారం, శెట్టిపల్లి, సింగంపల్లి, చెన్నంపల్లి, కొత్తకుంటతండా, శంకర్‌కొండతండా, మేడిగడ్డ తండా, చింతలపల్లి గ్రామాల్లో రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్, కల్వకుర్తి నియోజకవర్గ ఎన్నికల ఇన్‌చార్జి శ్రీనివాస్‌రెడ్డితో కలిసి ఎమ్మెల్యే ఎన్నికల ప్రచారం చేశారు. ప్రజలు ఘన స్వాగతం పలికారు. నియోజకవర్గాన్ని ఇప్పటికే రూ. 5వేల కోట్లతో అభివృద్ధి చేశానని గుర్తు చేశారు. మరోమారు ఆశీర్వదిస్తే నియోజకవర్గంలోని ప్రతి తండాలో సేవాలాల్ గుడి నిర్మిస్తామన్నారు. కార్యక్రమంలో ఏఎంసీ వైస్ చైర్మన్ తోట గిరియాదవ్, వైస్ ఎంపీపీ జక్కు అనంత రెడ్డి, బీఆర్ఎస్ మండల అధ్యక్షులు అర్జున్‌రావు, ఏమిరెడ్డి జైపాల్ రెడ్డి, మున్సిపల్ అధ్యక్షుడు నేనావత్ పత్యానాయక్, సర్పంచ్‌లు లక్ష్మణ్, సోన, ఎంపీటీసీలు దోనాదుల కుమార్, సరిత, మహిళా విభాగం మండల అధ్యక్షురాలు ఆదిలక్ష్మి, సీనియర్ నాయకులు సయ్యద్ ఖలీల్, కోట శ్రీనివాస్, గుత్తి బాలస్వామి, కంబాలపల్లి రవి, నాయకులు కొమ్ము ప్రసాద్, తోట కృష్ణ, డేరంగుల వెంకటేశ్ పాల్గొన్నారు.

## కాంగ్రెస్ మాటలు నమ్మి మోసపోవద్దు

- జెడ్పీటీసీ దశరథ్‌నాయక్, వైస్ ఎంపీపీ ఆనంద్



కడ్తాల్ : కొండ్రిగానిబోడు తండాలో మహిళ ను కారు గుర్తుకు ఓటేయాలని కోరుతున్న జెడ్పీటీసీ దశరథ్‌నాయక్, నాయకులు

కడ్తాల్, నవంబర్ 23: కాంగ్రెస్ నాయకులు చెప్పే మాయమాటలను నమ్మి మోసపోవద్దని జెడ్పీటీసీ దశరథ్‌నాయక్, వైస్ ఎంపీపీ ఆనంద్ అన్నారు. గురువారం మండలకేంద్రంతోపాటు రావిచేడ్, ముద్విన్, చరికొండ, అన్మాస్‌పల్లి, కొండ్రిగానిబోడుతండా, పిల్లిగుండ్ల తండాల్లో బీఆర్ఎస్ నాయకులు ప్రచారం చేశారు. ఇంటింటికి వెళ్లి ప్రభుత్వం అందించిన సంక్షేమ పథకాలను వివరిస్తూ, జైపాల్‌యాదవ్‌ని గెలిపించాలని కోరారు. నియోజకవర్గం మరింత అభివృద్ధి చెందాలంటే జైపాల్‌యాదవ్‌ని గెలిపించాలని కోరారు. అనంతరం మైసిగండి గ్రామ సర్పంచ్ తులసీరాంనాయక్, బీఆర్ఎస్ గ్రామాధ్యక్షుడు రవినాయక్ ఆధ్వర్యంలో, కాంగ్రెస్, బీజేపీ పార్టీలకు చెందిన కేతన్, రామ్, ఉదయ్‌కిరణ్, సంతోశ్, బాలాజీ, నితిన్, కల్యాణ్, భరత్, మోహన్‌సింగ్‌తో మరో 20మంది కార్యకర్తలు జెడ్పీటీసీ సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. కార్యక్రమంలో డీసీసీబీ డైరెక్టర్ వెంకటేశ్‌గుప్తా, సర్పంచ్‌ల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు లక్ష్మీనర్సింహారెడ్డి, రైతుబంధు సమితి జిల్లా సభ్యుడు శ్రీనివాస్‌రెడ్డి, ఉప సర్పంచులు రామకృష్ణ, శ్రీనినాయక్, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు వెంకటేశ్, వార్డు సభ్యులు గణేశ్‌గౌడ్, రామచంద్రయ్య, నాయకులు గంప శ్రీను, బాలయ్య, వెంకటేశ్, రవి, నాగార్జున్, మహేశ్, గణేశ్‌నాయక్, రాజు, సేవ్యా, శ్రీను, కుమార్, వాసు, నరేశ్ పాల్గొన్నారు.

### ఆర్థిక సాయం అందజేత

మండలంలోని కొండ్రిగానిబోడు పంచాయతీ పిల్లిగుండ్లతండాకు చెందిన జీజా–సేవ్యానాయక్‌కు కుమార్తె రాజేశ్వరికి, బామ్మి–కిషన్‌నాయక్ కూతురు శిరీషా వివాహానికి, రాధాకృష్ణ ట్రస్టు తరపున జెడ్పీటీసీ రూ.10,116 చొప్పున రూ.20,237లు జెడ్పీటీసీ దశరథ్‌నాయక్ అందజేశారు.

## మున్సిపాలిటీలో జోరుగా బీఆర్ఎస్ ప్రచారం

ఆమనగల్లు, నవంబర్ 23: బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి, ప్రస్తుత ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్‌కు మద్దతుగా ఆమనగల్లు మున్సిపాలిటీలోని 15 వార్డుల్లో జోరుగా బీఆర్ఎస్ నాయకులు ప్రచారం చేశారు. ప్రచారంలో బీఆర్ఎస్ మున్సిపల్ అధ్యక్షుడు నేనావత్ పత్యానాయక్, మైనార్టీ అధ్యక్షుడు సయ్యద్ ఖలీల్, కౌన్సిలర్ కమతం రాధమ్మ, సీనియర్ నాయకులు వస్పుల సాయిలు, దుడ్డు ఆంజనేయులు, పబ్బు పరమేశ్, జంతుక అల్లాజీ, గుత్తి బాలస్వామి, కమతం వెంకటయ్య, వంకేశ్వరం భీమయ్య, జయరాం, ఎనుమల్ల రమేశ్, తోట కృష్ణ, బీఆర్ఎస్ యూత్ వింగ్ జిల్లా నాయకులు కొమ్ము ప్రసాద్, వెంకటేశ్, జంతుక కిరణ్, చలీచీమల సతీశ్, లండం యాదయ్య, నూతనగంటి భాస్కర్, డొక్క పురుషోత్తం, సైదులు, నాగిళ్ల జగన్, కంబాలపల్లి అల్లాజీ, గుజ్జరి గోపి, ఎడవల్లి రమేశ్, మైసయ్య, కొమ్ము వెంకటయ్య, వస్పుల రంజిత్, జంతుక శివ, హనీఫ్, అక్బర్, అప్సర్, చాంద్ పాషా,వరికుప్పల గణేశ్, బొల్లు గణేశ్, కడమంచి రాము, రేపని శివ, జహంగీర్ పాషా, హైమద్ పాషా, రమేశ్, రాములు, దార యాదయ్య, వస్పుల శేఖర్, లండం మహేశ్, గణేశ్, కార్తిక్ పాల్గొన్నారు.



జంగారెడ్డిపల్లిలో ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు



ఊర్కొండ: ఎమ్మెల్యే లక్ష్మారెడ్డికి మద్దతుగా జగబోయిన్ పల్లిలో ఇంటింటి ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు జనార్దన్ రెడ్డి, వీరారెడ్డి, చల్మారెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి తదితరులు